www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్త వేదిక సూర్య

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్,
యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల,
సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు
మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.


పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 118 | సోమవారం | 24, ఫిబ్రవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥





**ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహణ**

## ఘనంగా రాజగోపుర

# మహా కుంభాభిషేకం

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23(వార్త వేదిక):**

యాదగిరిగుట్ట లక్ష్మినరసింహ స్వామీ దేవస్థానంలో ఆదివారం నాడు స్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం ఉదయం గం. 11-54లకు మూల నక్షత్రయుక్త వృషభ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున స్వామివారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవము, మహారాజభోగ నివేదన, పెరియశాత్తుమురై వేడుకలను 31వ మఠం మధురకవి రామానుజ జీయర్ స్వామివారి పర్యవేక్షణలో ఆలయ ప్రధానార్చకులు, ఉపప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చకబృందం, వేదపండితులు, పారాయణీకులు, అత్యంత వైభవముగా నిర్వహించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలయ వేద పండితులు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. అధికారులు, నాయకులు పాలోని రేవంత్ రెడ్డి కి ఘన సన్మానం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దంపతులతో పాటు భువనగిరి పార్లమెంట్ సభ్యులు సిహెచ్. కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యులు మందల సామేలు, నకరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్, గౌరవ ముఖ్య సలహాదారు నరేందర్ రెడ్డి, సలహాదారులు శ్రీనివాస రాజు, చీఫ్ సెక్రటరీ శాంత కుమారి, ఓఎస్డి టు సీఎం వేముల శ్రీనివాస్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ ఐఎఎస్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎమ్.హనుమంతరావు ఐఎఎస్, కార్పోరేషన్ చైర్ పర్సన్ బండారు శోభ రాణి, గోల్డ్ ప్లేటింగ్ కమిటీ మెంబర్ గోవింద హరి, ముఖ్య కార్యనిర్వహణాధికారి జి కిషన్ రావు, వైటిడిఎ కమిటీ మెంబర్ మోహన్ రావు, ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి, కార్యనిర్వహణాధికారి ఎ.భాస్కర రావు, ఉప కార్య నిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది భక్తులు పాల్గొని దర్శించుకున్నారు.





**స్వామి వారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవ ప్రత్యేకత**

శ్రీ స్వయంభూ పంచనారసింహ క్షేత్రముగా ప్రసిద్ధి గాంచిన శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి క్షేత్రములో జరిగే కార్యక్రమాలు అన్ని జగత్ కళ్యాణ వేడుకలు గా ప్రసిద్ధి. విశ్వశాంతి లోక కళ్యాణము జరగాలని ఆకాంక్షిస్తూ సాంప్రదాయ రీతిలో వేడుకలు నిర్వహింపబడుట శ్రీ స్వామి వారి వైభవానికి సంకేతముగా సూచింపబడ్డాయి. దేవాలయ చరిత్రలోనే ఒక మరువలేని అపూర్వమైన సువర్ణ అధ్యాయమే ఈ సువర్ణ దివ్య విమాన రాజ గోపుర మహాకుంభాభిషేక ప్రతిష్ఠా మహోత్సవం. ఆలయ వ్యవస్థలో శిరస్థానమైన సువర్ణ దివ్య విమాన రాజగోపుర శ్రీ సుదర్శన చక్ర రాజ ఆవిష్కరణ ను 31వ మఠం మధుర కవి రామానుజ జీయర్ స్వామి వారి దివ్య కరకమలములచే, వేద పండితుల మంత్రోచ్చారణములతో, భక్తకోటి భగవన్నామ స్మరణల మధ్య పాంచరాత్రాగమ శాస్త్రానుసారముగా అత్యంత వైభవోపేతముగా మహాకుంభాభిషేక మహోత్సవము నిర్వహించారు.

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్య దేహ స్వరూపాన్ని ఉపనిషత్తులు, పురాణ, ఇతిహాసములు బంగారు వర్ణము కలిగిన సుందరమూర్తిగా వర్ణించిన విధముగా, ఈనాడు స్వామి సన్నిధిలో సమస్తము బంగారుమయం గావింపబడుట ఎంతో విశేషమై యున్నది. శ్రీ సుదర్శన చక్ర దర్శనం సమస్త భూత, ప్రేత, పిశాచ, అనారోగ్య నివారకమని స్థల పురాణం తెలియజేయుచున్నది. సర్వరక్షాకరమైన శ్రీ సుదర్శన భగవానుని అనుగ్రహం ఈ లోకంలో ఎల్లవేళలా అందరికి ఉండాలని, దర్శన భాగ్యం చేతనే సమస్త దోషములు తొలగి సకల సంపదలు కలగాలని ఆగమశాస్త్ర సాంప్రదాయానుసారముగా ఈ వేడుకలు నిర్వహించారు.

మిగతా 2లో..



## ప్రాజెక్టు పనులను అడ్డగించిన భూ నిర్వాసితులు

**పరిహారం ఇచ్చి.. పనులు చేసుకోండి**

**నాంపల్లి,ఫిబ్రవరి 23 (వార్త వేదిక సూర్య):**

మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామపంచాయతీ పరిధిలో గల లక్ష్మాపురంలో నిర్మిస్తున్న లక్ష్మీపురం ప్రాజెక్టు సంబంధించిన భూ నిర్వాసితులు ఆదివారం పనులను అడ్డుకున్నారు. ప్రభుత్వం నిర్మించే ప్రాజెక్టులు తమ భూములను ఇండ్లను సర్వస్వం కోల్పోతున్న ప్రభుత్వం తమకు ఇచ్చే నష్టపరిహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ప్రభుత్వం అందించే ఆర్ అండ్ ఆర్ కాలనీ ఇప్పటికీ నిర్మించలేదని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వలేదని, కొంతమంది రైతులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చిన వారికి పైసలను అందజేయలేదన్నారు. 2017 సంవత్సరంలో చనిపోయిన రైతులకు ఇప్పటివరకు ఆర్ అండ్ ఆర్ అందలేదని గ్రామంలో ఉన్న 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. సర్వే నెంబర్లు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు తమ పరిహారం ఇవ్వకుండా పనులు చేస్తే ఊరుకునేలేదని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలోలక్ష్మణపురం గ్రామస్తులు పాల్గొన్నారు.




## తెలంగాణలో మూడు రోజులు పాటు వైన్ షాపులు బంద్!

**హైదరాబాద్,ఫిబ్రవరి23(వార్త వేదిక సూర్య):**

తెలంగాణలోని మందు బాబులకు బాధాకరమైన విషయం ఏమిటంటే మూడు రోజులు పాటు వైన్ షాపులు, బార్లు మూతప డనున్నాయి. ఈనెల 25వ తేదీ సాయంత్రం 4గంటల నుంచి 27వ తేదీ సాయంత్రం 4గంటల వరకు మద్యం షాపులు క్లోజ్ కానున్నాయి.

మెదక్ - నిజామాబాద్ - అదిలాబాద్ - కరీంనగర్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీలతోపాటు నల్గొండ - ఖమ్మం - వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27న జరగనున్నా యి. ఈ నేపథ్యంలో పోలింగ్ జరిగే ఉమ్మడి ఏడు జిల్లాల పరిధిలోని ప్రాంతాల్లో మద్యం దుకాణాలు, కల్లు కంపౌండ్ లు, బార్ అండ్ రెస్టారెంట్లు కూడా క్లోజ్ కానున్నాయి.

అయితే, హైదరాబాద్ లోని కొన్ని ప్రాంతాల్లో మినహా మిగిలిన ప్రాంతాల్లో యథా విధిగా మద్యం షాపులు తెరుచుకుంటాయి.ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యం లో కొల్లూరు, ఆర్సీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మూడ్రోజులు పాటు మద్యం దుకాణాలు మూసివేస్తు న్నట్లు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

నిబంధనలు ఉల్లంఘించి మద్యం విక్రయాలు చేసినా, మద్యం సరఫరా చేసినా చట్టరిత్యా కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

**వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టిపిటిఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి**

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23 (వార్త వేదిక సూర్య):**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా తనకు మరొకసారి అవకాశం ఇవ్వాలని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టిపిటిఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం టిపిటిఎఫ్ సంఘం కార్యాలయం నందు జరిగిన విలేకరుల




సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఆరేళ్ల పాటు ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం శాసనమండలి లో ప్రశ్నించి, సమస్యల పరిష్కారానికి గత బిఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారులతో చర్చించి ఉపాధ్యాయుల పిఆర్ సి, పదోన్నతులు, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేశానని అన్నారు. తన పదవికాలంలో ఆరేళ్ల పాటు రెగ్యులర్, కాంట్రాక్ట్ , అవుట్ సోర్సింగ్ లో విద్యా రంగంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి వాటి పరిష్కారం కోసం పనిచేశానని ఆయన అన్నారు.

గతంలో లో కెసిఆర్ ప్రభుత్వం 7.5% పిఆర్ సి ఇస్తామంటె 30% సాధించడంలో తాను ప్రధాన పాత్ర పోషించానని అన్నారు. పాఠశాలలలో మరమ్మత్తులు, అదనపు గదుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఆరేళ్ల పదవి కాలంలో ప్రభుత్వం తనకు కేటాయించిన తొమ్మిది కోట్ల రూపాయలు విద్యారంగానికి కేటాయించినట్లు చెప్పారు. పాఠశాలలో పారిశుధ్య పనుల కోసం నెలకు పదివేల నుండి ఇరవై వేల రూపాయల వరకు ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించినట్లు చెప్పారు. రాబోయే మేనెలలో ఉపాధ్యాయ పదోన్నతులు వుంటాయని అయన చెప్పారు. పాత పెన్షన్ విధానం అమలు చేయడానికి ఉద్యోగ సంఘాలతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఆర్ రామ నరసయ్య టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు , పుప్పాల వీరన్న జిల్లా ప్రధాన కార్యదర్శి , సిహెచ్ భిక్షం రాష్ట్ర కౌన్సిలర్, కే శ్రీనివాస్, జి వెంకటేశ్వర్లు,ఎం పూర్ణచంద్రరావు , ఎన్ సోమయ్య, ఎస్ అనిల్ కుమార్, జే యాకయ్య, పి శ్రీనివాసరెడ్డి, జి వెంకటయ్య,

బి ఆడం, ఎన్ నాగేశ్వరరావు, బి రమేష్, సిహెచ్ రమేష్, కే పాండురంగ చారి, కే జ్యోతి, సిహెచ్ వీరారెడ్డి, బి పాపిరెడ్డి, ఏ జనార్ధన్ రావు, సాంబయ్య, ఆర్ సీనయ్య, ఆర్ శీను, ఏ సీనయ్య, కరుణాకర్ రెడ్డి, దయాకర్ ,రాంజీ , ఆనంద్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు


## ఎస్ఎల్బీసీ సొరంగ మార్గంలో క్షతగాత్రుల కొరకు కొనసాగుతున్న సహాయక చర్యలు

**సంఘటన స్థలంలో పరిస్థితిని సమీక్షిస్తున్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు**

**ఎన్డీఆర్ఎఫ్, సైనిక బృందాలతో కలిసి సొరంగంలోనికి వెళ్లిన మంత్రి జూపల్లి**

**నల్లగొండ జిల్లా బ్యూరో.ఫిబ్రవరి23,( వార్త వేదిక సూర్య):**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజ క వర్గం లోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్బీసీ) సొరంగ మార్గంలో పైకప్పు కూలిన ఘటనలోసహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు ఆపరేటర్లు, నలుగురు కార్మికులు టన్నెల్లో చిక్కుకున్న విషయం తెలిసిందే. వారిని కాపాడేందుకు ఎన్డీఆర్ఎఫ్, సైనిక బృందాలు లోపలికి వెళ్లి శత విధాలా ప్రయత్నిస్తు న్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు సహాయకచర్యలనుపర్యవేక్షిస్తూఅధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. సహాయక చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్డీఆర్ఎఫ్, సైనిక బృందాలతో పాటు మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా లోకో ట్రైన్‌లో సొరంగంలోకి వెళ్లారు. సొరంగం లోపలికి ఆక్సిజన్ పంపుతున్నా మని, వాటర్ తోడేసే పనులు నిరంతరం సాగుతున్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. రెస్క్యూ టీమ్‌లు రాత్రి నుంచి అక్కడే పని చేస్తున్నాయని





చెప్పారు. కూలిన మట్టి,నీరుచేరడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోందని, వాటిని తొలగించే పనిలో సహాయక బృందాలుశ్రమిస్తున్నాయని మంత్రి జూపల్లి. ఇప్పటికే టన్నెల్ బోర్ మిషన్ వరకూ సహాయక బృందాలుచేరుకున్నాయని,కార్మికులను రక్షిస్తామని అందుకే శత విధాలా ప్రయత్నిస్తున్నా మని మంత్రి జూపల్లి ధీమా వ్యక్తం చేశారు.



## ఇంద్రియాలలో ఉచిత వైద్య శిబిరం

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 22 (వార్త వేదిక సూర్య):** మండలంలోని ఇంద్రియాల గ్రామంలో బోధి ధర్మ యోగ కమిటీ ఆధ్వర్యంలో మాతృశ్రీ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత ఆరోగ్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 300 రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి కృష్ణ గౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ చింతల రామకృష్ణ, నాయకులు పానుగంటి నారాయణ,కుమ్మరి బుచ్చిబాబు, మాకోలు రాజశేఖర్,ఉడతల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు .

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల

**భువనగిరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23(వార్త వేదిక):** రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామానికి చెందిన గోదుమల సోమయ్య కుమార్తె వివాహం రామన్నపేటలోని జేపీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట వెల్లంకి మాజీ ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి, తాళ్లపల్లి సత్తిరెడ్డి,



తాటిపాముల శేఖర్ గౌడ్, కనతాల భాస్కర్ రెడ్డి, జెల్లా వెంకటేష్, నకిరేకంటి రవీందర్, ఎడ్ల సురేందర్ రెడ్డి, తాటిపాముల లింగస్వామి, తాటిపాముల కిరణ్, దేవరకొండ ఉపేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**భువనగిరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23(వార్త వేదిక):** రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1994-1995 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆ పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు విద్య నేర్పిన, ప్రస్తుత ఉపాధ్యాయులైన లక్ష్మి నరసింహారావు, పద్మయ్య,



చంద్ర శేఖర్ రెడ్డి, తవుటం భిక్షపతి, కౌసల్య, నరహరి, వెంకయ్య, జనార్దన్, రజాక్, కృష్ణమూర్తి లను సార్ ఘనంగా సత్కరించారు. ఈ సమయంలో పూర్వ విద్యార్థులు దొంత వెంకటేష్, సింగనబోయిన రామస్వామి, సబ్బం నరేందర్, పబ్బునారాయణ, రవ్వ వెంకటేశం, సింగరావు నరసింహ, ఎర్వ వీరేశం, కాటేపల్లి అశోక్, ఎర్రం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లి రామరాజ్ యాదవ్‌ను కలిసిన బిజెపి నాయకులు

**భువనగిరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి23(వార్త వేదిక సూర్య):** భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, నల్గొండ నియోజక వర్గ కంటేస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ ని బీజేపీ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో యాదవ విద్యావంతుల వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు మరియు బీజేపీ రామన్నపేట మండల కార్యదర్శి బాత్క నరేష్ యాదవ్, బైకాని శ్రీశైలం యాదవ్, ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ యాదవ్, రేపాక లింగస్వామి, రెపాక జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**గట్టుప్పల వార్త వేదిక సూర్య: ఫిబ్రవరి23):** గట్టుప్పల మండల కేంద్రంలో చేనేత కార్మికుడు బోల్ల రామచంద్రం రెండు కిడ్నిల అనారోగ్యంతో బాధపడుతున్న వారి ఆరోగ్యస్థితి తెలుసుకొని భారతీయ జనతా పార్టీ అందరి కార్యకర్తల సహకారంతో 25000/- రూపాయల ఆర్థిక సహాయం ఆదివారం అందజేశారు .కార్యక్రమం లో రాపోలు గోపినాథ్ , సూరేపల్లి సత్తయ్య , కొంగరి పాండు , కొంగరి నరహరి , పగిళ్ళ శంకర్ , గుర్రం ప్రదీప్ కుమార్ , మండల శ్రవణ్ గారు, సింగం భాస్కర్ , మెట్టు లక్ష్మణ్ , సూరేపల్లి శ్రీనివాస్ , సూరేపల్లి రామకృష్ణ ,బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్రూం కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి

### - జిల్లా కలెక్టర్‌కు కాలనీవాసుల విజ్ఞప్తి

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23(వార్త వేదిక):** డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్‌కు కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో సురేంద్రబాబు అధ్యక్షతన కాలనీవాసుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీర్లగుట్ట, పెద్దగూడెం, రాజపేట, అప్పాయిపల్లి డబుల్ బెడ్రూం కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి లబ్ధిదారులకు అప్పగించిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాలు కల్పించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో రోడ్లు, వీధిలైట్లు, మంచినీరు తదితర సమస్యలతో ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. జిల్లా కలెక్టర్ డబుల్ బెడ్రూం కాలనీలో నిజమేనా లబ్ధిదారులు నివాసం ఉండడం లేదని, అద్దెలకు ఇచ్చారని, డబుల్ బెడ్రూంలు అమ్ముకున్నారని, అటువంటి వారిపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని చెప్పడం బాధాకరమన్నారు. డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తే ప్రజలు వచ్చి నివాసం ఉంటారని, ఎటువంటి సౌకర్యాలు కల్పించని ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు తిరిగి ఎలా తీసుకుంటారని వారు ప్రశ్నించారు.

చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో 11వ బ్లాక్ వరకే మిషన్ భగీరథ నీళ్లు వస్తాయని, మిగతా బ్లాక్‌లకు నీటి సరఫరా లేదని, ఉన్న మూడు బోర్లలో నీరు తగ్గిందని, దీంతో ప్రజలు గొడవలు పడుతున్నారని



వారన్నారు. సిసి రోడ్లు మంజూరైన ఇప్పటివరకు పని ప్రారంభించలేదని, చాలా సమస్యలు ఈ కాలనీలో ఉన్నాయని వారు గుర్తు చేశారు.

జిల్లా కలెక్టర్ స్పందించి అప్పాయిపల్లి, పీర్లగుట్ట, పెద్దగూడెం, రాజపేట, చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పించి ప్రజలు డబుల్ బెడ్రూం ఇండ్లలో నివాసం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండ్ల రాజు, గోపాలకృష్ణ, జర్నలిస్ట్ నిరంజన్, వినోద్, తిరుపతయ్య, పెద్ద ఖాజా, సిద్దయ్య, సుధాకర్ రెడ్డి, మోహన్, మైను, శ్రీనివాసులు, సలీం, వెంకటేష్, రాధా, ఆబిద్, శ్రీనివాసులు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.





## చిలుకూరు గ్రామంలో నకారేశ్వర స్వామి 500 సంవత్సరాల పురాతన దేవాలయాన్ని పునః ప్రారంభం

**మొయినాబాద్, ఫిబ్రవరి23(వార్త వేదిక సూర్య):** మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో నకారేశ్వర స్వామి 500 సంవత్సరాల దేవాలయాన్ని పునః ప్రారంభించి నూతన ఆలయంలో ధ్వజ ,గణపతి, పార్వతి,నంది,శిఖర , ప్రతిష్ఠలో భాగంగా నూతన ధ్వజస్తంభంనికి వివిధ ద్రవ్యాలతో మహాభిషేకం నిర్వహించి యంత్ర విగ్రహ ప్రతిష్ఠ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రజానాచకులు సిఎస్ రంగరాజన్ స్వామి పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని అన్నారు ధ్వజస్తంభం శిఖరానికి స్వచ్ఛమైన నీటితో పాలు నెయ్యి వంటి ద్రవాలతో అభిషేకం చేశారు వేద పండితులచే వేదోపచారాలు చేసి ధ్వజస్తంభం శిఖరాని ఊరేగించారు అనంతరం భక్తులకు నకారేశ్వర స్వామి వారి దర్శనం కల్పించారు బీజాపురం రుక్మారావు పంతులుగారి ఆధ్వర్యంలో వేద పండితులచే భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. బీజాపురం భాను ప్రకాష్ శర్మ నాగరాజ్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజలో పాల్గొన్న వారిలో గున్నాల సుధాకర్ రెడ్డి ,జొన్నాడ సత్యనారాయణ, యాదయ్య, నర్సింహ్మా గౌడ్, సత్తయ్య మాజీ సర్పంచ్ సంగేరి మల్లేష్,గున్నాల గోపాల్ రెడ్డి, ఆంద్రూ, జేవంత్ తదితరులు పాల్గొన్నారు సహదేవ్ గౌడ్ సుభాష్ గౌడ్ దర్గా నరేందర్ ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాలు వాయిస్తూ స్వామివారి ధ్వజస్తంభంరోహనం చేపట్టారు.


# ఘనంగా రాజగోపుర మహా కుంభాభిషేకం

(మొదటి పేజీ తరువాయి)

### సాయంత్రం కార్యక్రమములు

ఆదివారం సాయంత్రం శ్రీ స్వామి వారి ఆలయములో నిత్యారాధనల అనంతరము శ్రీ స్వామి వారి సువర్ణ దివ్య విమాన రాజగోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవములలో భాగంగా సాయంత్రం గం.4-00లకు శాంతి కళ్యాణం, ఆచార్యాది ఋత్విక్ సన్మానం, యాజమాన్య ఆశీర్వచనము కార్యక్రమ పరిసమాప్తి వేడుకలను 31వ





మఠం మధుర కవి రామానుజ జీయర్ స్వామి వారిప్రత్యక్ష పర్యవేక్షణలో ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చక బృందం, వేదపండితులు, పారాయణీకులు, అత్యంత వైభవముగా నిర్వహించారు. వేడుకలలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు.

### స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవం

స్వామి వారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవములలో భాగంగా శ్రీ స్వామి వారు భక్తకోటిని అనుగ్రహించుటకై ఈ శాంతి కళ్యాణ మహోత్సవము నిర్వహించారు. వేదవేద్యుడైన పరమాత్మ భక్త పరాధీనతను ప్రత్యక్షంగా దర్శింపచేసిన ఈ అవతారములో స్వామిని చూడగానే, స్వామి అనుగ్రహం లోకానికి కలగాలనే తలంపుతో ఈ కళ్యాణ మహోత్సవము నిర్వహించారు. శ్రీపాంచరాత్రాగమ శాస్త్రానుసారముగా విష్వక్సేనారాధన, పుణ్యాహవాచన, రక్షాబంధన, యజ్ఞోపవీత ధారణ, గుడజీర సమర్పణ, మాంగళ్యధారణ, అక్షతారోపణ,



మాల సమర్పణ మొదలగు వేడుకలన్నీ భక్తజనరంజకముగా, నయనానందకరముగా అర్చక స్వాములు నిర్వహించెదరు. శ్రీ స్వామి వారికి అమ్మవార్లకు సమర్పించే వేడుకలన్నీ విశ్వ శాంతి కారకములైనందున, ఈ కళ్యాణ మహోత్సవం విశ్వ శాంతి, లోకకళ్యాణమని ఆగమ శాస్త్రములు సూచిస్తాయి.

### సాంస్కృతిక కార్యక్రమములు

శ్రీ స్వామి వారి బంగారు విమాన గోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంలో ఆదివారం నిర్వహించు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఉదయం 06:30 గంటలకి ప్రారంభమైన కార్యక్రమాలు మృదురవళి దర్భ, హైద్రాబాద్ వారిచే భక్తి సంగీతము, డి.వి.మోహన కృష్ణ హైద్రాబాద్ వారిచే కర్ణాటక సంగీతము, అన్నమయ్య పదకోకిల, పద్మశ్రీ డాక్టర్ శోభారాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు, అన్నమాచార్య భావనా వాహిని, అన్నమయ్యపురం వారిచే భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించారు.



## భారతదేశ స్వచ్ఛభారత్ పితామహుడు సంత్ గాడ్గే మహరాజ్ : లింగంగౌడ్

**సికింద్రాబాద్,ఫిబ్రవరి23(వార్త వేదిక సూర్య):** సంఘ సంస్కర్త,స్వచ్ఛ భారత్ పితామహుడు సంత్ గాడ్గే మహారాజ్ 149వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతు సంత్ గాడ్గే బాబ మహారాష్ట్రలోని సామాన్య కులవృత్తి చేసుకునే రజక కులంలో పుట్టి మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గ్రామాలలో ప్రజలను చైతన్యం చెస్తూ, పరిశుభ్రత గురించి బోధించేవారు. బోధించడమే కాకుండా ఆయన వెళ్లిన ప్రతి గ్రామంలో ఆ ఊరిలోకి ప్రవేశించగానే తన దగ్గర ఉన్న చీపురుతో మురికి వాడలు శుభ్రం చేసేవారు.భారతదేశ స్వచ్ఛ భారత్ పితామహుడు అనే పేరు ఆయనకు ఉంది.మనుషుల్లో పేదరికం అసమానతలు పోవాలంటే అది చదువు ద్వారానే సాధ్యమని చెప్పి ఊరూరా తిరుగుతూ బిచ్చమెత్తి వచ్చిన డబ్బులతో పాఠశాలలు, వైద్యశాలలు నిర్మించారనీ లింగంగౌడ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, దోనేటి శేఖర్ , కుమ్మరి కుంట్ల సుధాకర్ ,మహేష్, మదన్ ప్రసాద్, రాకేష్, గణేష్, నవాజ్, శివ, చింటూ ,వెంకటేష్, పవన్, రమేష్, నరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## నూతన జేఎన్టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డిని కలిసిన బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు రవి కిరణ్

**సికింద్రాబాద్, ఫిబ్రవరి23 (వార్త వేదిక సూర్య):** నూతన జేఎన్టీయూ వీసీ కిషన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయ కులు రవి కిరణ్ కలిసి శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియ జేసినట్లు పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కాలేజీల్లో నాణ్యమైన విద్యను అందించేవిధంగా కృషి చేయాలని కోరారు. అడ్మిషన్ల నోటిఫికేషన్ ప్రక్రియలో ఏలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని కోరారు.



## జ్యోతిష్యం పేరుతో చోరీ

**తొర్రూర్ డివిజన్,ఫిబ్రవరి23(వార్త వేదిక సూర్య):** మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం ఉప్పరగూడెం గ్రామంలో జ్యోతిష్యం పేరుతో అర తులం బంగారం చోరీ జరిగింది. సముద్రాల శోభ ఇంటికి వచ్చిన బురిడీ బాబాలు. జ్యోతిష్యం పేరుతో మీ ఇంట్లో సమస్యలు ఉన్నాయి మీకు పూజలు చేసి నయం చేస్తామని, మహిళకు బొట్టు పెడుతూ మత్తుమందు చల్లారు. మహిళా ఒంటిపై ఉన్న అర తులం బంగారం చోరీ చేసి పరార్, ఫోటో ఆధారంగా బాధిత మహిళ స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయడం జరిగింది.



## రైతుల సమస్యలపై స్పందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి, ఫిబ్రవరి23(వార్త వేదిక సూర్య):** పాలకుర్తి మండలంలోని శాతపురం గ్రామం గుండా వెళ్లే 4L కాలువలో సాగునీరు రాక చేతికి వచ్చిన పంట నీళ్లు లేక ఎండి పోతుందని అటువైపు వెళుతున్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుతో రైతులు తమ గోడు వెళ్ళబోసుకోగా వారి సమస్య తెలుసుకొని సంబంధించిన అధికారులతో మాట్లాడి రెండు, మూడు రోజుల్లో నీళ్లు వచ్చేలాగా చూడాలని



అధికారులను విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం ఎండాకాలం కూడా చెరువులు మెత్తడి పడేవాని కాంగ్రెస్ వస్తేనే కష్టాలు తప్పవని అన్నారు, ఇ కెనాల్ ధ్వారా దాదాపు పాలకుర్తి నియోజకవర్గంలో సుమారు 1000 ఎకరాల పైచిలుకు పంట సాగుతుందన్నారు తక్షణమే ప్రభుత్వం స్పందించి నీళ్లు విడుదల చేయాలని కోరారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూరు,ఫిబ్రవరి23(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం దాచారం గ్రామంలో పర్వతం లక్ష్మయ్య అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మయ్య కుటుంబ విషయాన్ని తెలుసుకున్న సామాజిక సేవ సంస్థ నిర్వాహకులు కర్నె జ్యోతి - వీరేశం ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ..5000( ఐదు వేలు) ఆర్థిక సహాయం



అందించారు..ఈ కార్యక్రమంలో దాచారం గ్రామ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షుడు అండెం పిచ్చి రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సూరారం నవీన్ , మాజీ ఉప సర్పంచ్, మంగపండ్ల మల్లయ్య, సజ్జనం సుధాకర్, తాటిపాముల మహేందర్, నవీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

# సుద్దాలలో 'మహాశివరాత్రి'కి ఘనంగా ఏర్పాట్లు

- సుద్దాల గ్రామ శివాలాయానికి అలయకమిటి చైర్మన్ కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించారు.
- భక్తులు ఇబ్బంది పడకుండా ముమ్మర ఏర్పాట్లు చేస్తున్న శివాలయం భక్త సిబ్బంది
- అభివృద్ధి పథంలో ముందుకు కొనసాగుతున్న సుద్దాల శివాలయ దేవాలయం
- ఆలయ కమిటీ చైర్మన్ గూడ రాజబోసు గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా నాంది పలికిన శివాలయ ప్రాంగణంలో రామాలయం టెంపుల్
- **శివాలయ కమిటీ చైర్మన్ గూడ రాజభోస్ గౌడ్**



**గుండాల,ఫిబ్రవరి23(వార్త వేదిక సూర్య):** మండల వ్యాప్తంగా శివాలయం ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు.సుద్దాల గ్రామం లో భక్తులు ప్రతి రోజు అధిక సంఖ్యలో వచ్చి శివాలయం కి పూజలు చేస్తూ అత్యంత వైభవంగా పూజ కార్యక్రమలు ఆలయ పూజారీ వేప నర్సింహ మూర్తి పూజ కార్యక్రమలు గణనీయంగా పూజలు అందిస్తున్నారు. మరియు భక్తులు చిన్నలు పెద్దలు బారి సంఖ్యలో తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు మన సుద్దాల శివలయానికి భక్తి శ్రద్ధతో భక్తుల రద్దీ గణనీయంగా పెరుగుతుంది. సుద్దాల శివలయం టెంపుల్ నామస్మరణతో ఆలయం మార్మోగుతున్నాయి. ఆలయ కమిటీ చైర్మన్ గూడ రాజబోసు శివలయనికి భక్తులకు ఎలాంటి ఇబ్బంది పడకుండా భక్తులకు సకల దేవతలు ఉండాలని సహకరిస్తున్నారు అలాగె శివాలయం గుడిని అందరి సహకారంతో అబివృద్ధి బాటలో పూర్వ వైభవాంగ సాగేలా కృషి చేయడమే నా ధ్యేయం అని అన్నారు.

మహాశివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరము నిర్వహించే పండుగ సందర్భంగా భక్తులకు వచ్చే అశేష ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శివాలయం ప్రాంగణం వద్ద సిబ్బందిచే ముమ్మర ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా శుభ్రంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గూడ రాజా బోస్ గౌడ్ మాట్లాడుతూ ఎంతో అత్యంత వైభవంగ జరిగే సుద్దాల గ్రామాల చుట్టుపక్కల గ్రామాల నుంచి వందల మంది భక్తులు స్వామివారి దర్శనం కోసం వస్తారని అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు శుభ్రంగా చేసిన సిబ్బంది భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా భక్తులకు కమిటీవారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.




## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

**పెద్ద శంకరంపేట,ఫిబ్రవరి23(వార్త వేదిక సూర్య):**
పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని శ్రీ గురుపాద గుట్టలో మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై గ్రామ పెద్దలు మరియు ఆలయ కమిటీ సభ్యులు కలసి సమావేశం నిర్వహించారు రెండు రోజులపాటు నిర్వహించు జాతర ఏర్పాట్లపై



చర్చించి శనివారం ఉదయం స్వస్తి పుణ్యాహవాచనం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామికి రుద్రాభిషేకం ఆకుల పూజ అన్న పూజ గణపతి హవనం ఆదివారం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున కళ్యాణ మహోత్సవం సాయంత్రం బండ్ల తిరుగుట కార్యక్రమంతో ముగుస్తుందని ఆదివారం ఉదయం నుంచి అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు ఈ రెండు రోజుల కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు తాజా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ పేట తాజా మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్ వడిచర్ల మల్లేశం లింగం గంగారెడ్డి పడాల సుధీర్ నందయ్య గారి ఆనంద్ కోటగిరి రమేష్ రజనీకాంత్ గ్రామ మండల భక్తులు ప్రజలు పాల్గొన్నారు.



## ధరల పెంపుదల కొరకు భారీ ర్యాలీ

**వలిగొండ ఫిబ్రవరి 23( వార్తా వేదిక సూర్య):** మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జెసిబి ఓనర్స్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు బొడిగె మైసయ్య గౌడ్ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ నుండి పోలీస్ స్టేషన్ చౌరస్తా వరకు జెసిబి లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బొడిగె మైసయ్య గౌడ్ మాట్లాడుతూ ధరల పెంపుదల కొరకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 35 జెసిబి లతో భారీ ర్యాలీ నిర్వహించామని, ఆయిల్, డిజిల్ ధరలు పెరగడంతో రోజంత పనిచేసినా గిట్టుబాటు అయ్యే పరిస్థితి లేక ఫైనాన్స్ నుండి అప్పులు తీసుకొని తీర్చలేక జెసిబిలను అమ్ముకునే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. జెసిబి యూనియన్ అసోసియేషన్ తీర్మానం చేసి ధరలు పెంచినందుకు మండల ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెసిబి యూనియన్ ఉపాధ్యక్షులు రేగు కొమురయ్య, ప్రధాన కార్యదర్శి గంధమల్ల నరేష్, కోశాధికారి కొల్లూరి నరేష్, మల్ల బాలరాజ్, మన్యం ప్రకాష్ రెడ్డి, కల్లూరి నరేష్, బుంగ లక్ష్మయ్య, రవ్వ నరేందర్, పడిగం లింగస్వామి, వరికుప్పల నరసింహ, రాజు, జట్ట సత్యనారాయణ తదితరు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష

**మోత్కూరు, ఫిబ్రవరి 23( వార్త వేదిక సూర్య):**
2025- 2026 విద్యా సంవత్సరానికి ఉమ్మడి గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలో భాగంగా మోత్కూరులోని తెలంగాణ గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల ప్రవేశ పరీక్ష కేంద్రంలో నిర్వహించిన గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష



ప్రశాంతంగా ముగిసింది.5వ, తరగతి బాలుర 69 మందికి 69 బాలికలు 86 మందికి 85 (6వ ) తరగతి విద్యార్థులు బాలుర 08 మందికి 08 బాలికలు 10 మందికి 10 (7వ ) తరగతి బాలుర 06మందికి 06 బాలికలు 14 మందికి 14(100%) 8వతరగతి బాలుర 10 మందికి 10(100%) 9వ తరగతి బాలుర 10 మందికి 10( 100%) మొత్తం 233 మందికి 232మంది హాజరైనారని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ ఐ.శారద, డిపార్ట్ మెంట్ అధికారి ఎం తెలిపారు. మొత్తం 99.5% హాజరైనట్లు పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు వారు తెలిపారు.

## శివాలయ నిర్మాణానికి విరాళం అందజేత

**వలిగొండ ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య):**
మండల పరిధిలోని అరూరు గ్రామంలో శివాలయ పునర్నిర్మాణ మహాకార్యానికి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, గ్రామ మాజీ ఉపసర్పంచ్ జక్కుల నరసింహ యాదవ్ జంగమ్మ దంపతులు 50వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఆదివారం శివాలయ పునర్నిర్మాణం, నవగ్రహ ప్రతిష్టాపన, గణపతి విగ్రహావిష్కరణ, ధ్వజస్తంభ నిర్మాణం సందర్భంగా ఆలయ కమిటీ



సభ్యులు జక్కుల నరసింహ యాదవ్ జంగమ్మ దంపతులను ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో చేపట్టే ప్రతి మంచి కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని, దేవాలయాలు, పాఠశాలలోని మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహాయసహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తానని తెలియజేశారు. శివాలయం నిర్మాణానికి విరాళం అందజేయడం తన పూర్వజన్మ సుకృతమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్ధన్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీఎన్ రెడ్డి. చిట్టెడి వెంకట్రాంరెడ్డి, చిట్టెడి అభితేజ్ రెడ్డి, బండారు నరసింహారెడ్డి, ఆవుల స్వామి, బండి రవికుమార్, కళ్లెం బాల శంకర్, చిలకమర్రి కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

## శివాలయ పునర్నిర్మాణ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం

**వలిగొండ ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య):**
మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో శివాలయ పునర్నిర్మాణం, నవగ్రహ ప్రతిష్టాపన, గణపతి విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఆదివారం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలంతా కుల, మత, వర్గ భేదాలకు తావు లేకుండా ఒక్కటిగా గ్రామ అభివృద్ధికి పాటుపడడం హర్షించదగిన విషయమని, గ్రామంలో శివాలయం, నవగ్రహ, గణపతి విగ్రహ విష్కరణతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించడం భగవత్ సంకల్పమేనని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీని అభినందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్దన్ రెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్ లు చిట్టేడి జయమ్మ, జినుకల దానయ్య,



ప్రముఖ పారిశ్రామికవేత్త, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిఎన్ రెడ్డి, అభి తేజ్ రెడ్డి, శ్రీ మత్స్యగిరి దేవస్థాన చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, సోలిపురం శ్రీకాంత్ రెడ్డి, చిట్టెడి వెంకట్రాంరెడ్డి, పలుసం సతీష్ గౌడ్, బండారు నరసింహా రెడ్డి, కళ్లెం బాల శంకర్, బండి రవికుమార్, గరిసే రవి, బద్దం సంజీవరెడ్డి, ఎల్లారెడ్డి, ఆవుల స్వామి, జక్కుల నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరిన ఏండ్లనాటి కల.. ప్రశంసల వెల్లువ..

**సంవత్సరాల నిరీక్షణ**
**డిఎస్సి 2008 ఉద్యోగం పట్ల ఆసక్తి**
**కుటుంబ భారం తిరగని ఆఫీసు లేదు**
**అంతిమంగా ఉపాధ్యాయ ఉద్యోగంతో సంతోషం..**

**గుండాల, ఫిబ్రవరి 22 (వార్త వేదిక సూర్య):**
పట్టలేని ఆనందం ఇది 2008 డీఎస్సీ సెలెక్టెడ్ మెరిట్ అభ్యర్థుల జీవనశైలి దినదినం ఎదురుచూపులతో కాల ప్రయాణం ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం చొరవతో ఉద్యోగం సుద్దాల గ్రామానికి చెందిన గూడ తారా కృష్ణ ఉపాధ్యాయురాలుగా నియమింపబడడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు ఉన్నత విద్యను అభ్యసించి ఉత్తమ మార్కులు సాధించినప్పటికీ ఉద్యోగం కోసం నిరీక్షించక తప్పలేదు నేడు సెలెక్టెడ్ అభ్యర్థుల ఆవేదనను గుర్తించి వారికి నియామక పత్రాలను అందజేసిన రాష్ట్ర ప్రభుత్వం ఈ సందర్భంగా గ్రామస్తులు



గూడ తనేష్ గౌడ్ తార కృష్ణ వారికి సన్మాన కార్యక్రమం చేపట్టారు.
సుద్దాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బడక వెంకన్న,సుద్దాల మాజీ ఉపాధ్యక్షుడు నాయిని కృష్ణారెడ్డి ,మాజీ కో ఆప్షన్ నెంబర్ దంతురి మల్లయ్య గౌడ్,ఆలేరు నియోజకవర్గ విశ్వజ్యోతి విలేకర్ బత్తిని మహేష్ గౌడ్, యువ నాయకులు మరాఠీ రమేష్,జై గౌడ్ నాయకులు రమేష్ గౌడ్,సుద్దాల గ్రామ పెద్దలు గూడ అబ్బాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఆర్.దాబాను ప్రారంభించిన డి.సి.సి.ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి

**మోత్కూరు, ఫిబ్రవరి 23 (వార్త వేదిక సూర్య):**
వ్యాపారాలను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక స్థిరత్వం పెంపొందుతుందని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి అన్నారు. ఆదివారం నాడు మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్.ఆర్.దాభా"ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఇలాంటి వ్యాపారాలు కొత్త ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా, ప్రజలకు రుచికరమైన, ఆరోగ్యకరమైన భోజనాన్ని అందించడంలో ముందుంటాయని, యువ పారిశ్రామిక వేత్తలకు ప్రజలు అండగా ఉంటే, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని సోమిరెడ్డి అన్నారు. స్వయం ఉపాది పొందటానికి ప్రయత్నించి, యువతకు ఉపాధి కల్పిస్తున్న ఎస్.ఆర్.దాభా నిర్వాహకులైన నాయిని రాజేష్, సోమ సాయికుమార్‌లను అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులైన రాజేష్ మాట్లాడుతూ ప్రజలకు పరిశుభ్రత, రుచిలో నాణ్యత ఏలాంటి సరిదిద్దిలో కాకుండా ప్రజలకు అనుగుణంగా ముందుకు సాగుతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మోత్కూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగొని రామచంద్రు గౌడ్, వ్యవసాయ




మార్కెట్ కమిటీ డైరెక్టర్ సమీర్, PACS డైరెక్టర్ ఆకుల వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి కారుపోతుల వెంకన్న గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు జినుకల కనకయ్య, కాశమేని రవి తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో మహా శివరాత్రి ఉత్సవాలు

**- అనుబంధ ఆలయంలో పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి వేడుకలు**
**- ఈ నెల 23 నుండి 28 వరకు ఉత్సవాలు**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, (వార్త వేదిక):**
స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సర మాఘ బహుళ దశమి ఫిబ్రవరి 23 ఆదివారం నుండి మాఘ బహుళ అమావాస్య ఫిబ్రవరి 28 శుక్రవారము వరకు ఆరు రోజులు శ్రీ స్మార్తాగమ ప్రకారము పాంచాహ్నిక దీక్షతో కొండ పైన గల అనుబంధ శివాలయములో అత్యంత వైభవముగా శ్రీ మహాశివరాత్రి ఉత్సవములు ఆదివారం నాడు ప్రారంభించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

ఆదివారం ఉదయం 10:30 గంటలకి స్వస్తివాచనము, విఘ్నేశ్వర పూజ, శుద్ధి పుణ్యాహవాచనము, రక్షాబంధనము కార్యక్రమాలను యజ్ఞబ్రహ్మ ఆధ్వర్యములో ఆలయ సిద్ధాంతి, ఆలయ ప్రధానార్చకులు, అర్చకులు, పారాయణీకులు, పురోహితులు అత్యంత వైభవముగా నిర్వహిస్తూ, పారాయణీకులకు దీక్షావస్త్రములను ఆలయ అధికారులు అందజేశారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి, కార్యనిర్వహణాధికారి, ఎ.భాస్కర రావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణా ధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు, పాల్గొన్నారు.

**విఘ్నేశ్వర ఆరాధన**

శైవ శాస్త్రానుసారముగా సమస్త విఘ్నములు తొలగడానికి సర్వకార్యములు సఫలములు కావడానికి ఈ విఘ్నేశ్వర ఆరాధన చేశారు.

శుద్ధి పుణ్యాహవాచనం పూజాద్రవ్యములను, ఆలయ పరిసరములను వేదమంత్ర పఠనముల మధ్య పవిత్ర జలములను ప్రోక్షణ చేశారు.


**రక్షాబంధనము**

శివరాత్రి వేడుకలలో భాగంగా పార్వతీ పరమేశ్వరులకు అభిమంత్రించబడిన రక్షా సూత్రములను (కంకణములను) ధరింపచేసి ఈ వేడుకలు ఉత్సవాంతము పరమేశ్వరానుగ్రహముతో సక్రమంగా నిర్వహింపబడాలని శ్రీ స్వామి వారికి, అమ్మవారలకు సమర్పించిన అనంతరము నిర్వాహకులు, యాజ్ఞికులు, ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు. ఆదివారం సాయంత్రం పారాయణీకులచే నమక, చమక పారాయణములు, మంత్రపుష్ప పఠనములు, అంకురారోపణము, సోమకుంభ కలశ స్థాపన, దేవతారాధన, తీర్థప్రసాదాలు భక్తులకి అందజేశారు. ఈ వేడుకలలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు.

## ఎల్ఆర్ఎస్ పేరిట ప్రజలను మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీనే

**పదేళ్ల బిఆర్ఎస్ మోసాన్ని ఒక్కసారి వెనక్కి వెళ్లి చూడండి**
**యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ సీనియర్ నాయకులు జంపాల సోమన్న**

**గుండాల,ఫిబ్రవరి23(వార్త వేదిక సూర్య):**



తెలంగాణలో ఎల్ఆర్ఎస్ తీసుకొచ్చి కేవలం దరఖాస్తుల పేరుతో అప్లికేషన్స్ తీసుకోవడానికి ప్రజల నుండి ముక్కుపిండి వసూలు చేసిన లక్షల రూపాయలను టిఆర్ఎస్ నేతలు తమ జేబులో వేసుకున్నారని యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ సీనియర్ నాయకులు జంపాల సోమన్న అన్నారు. ఎల్ఆర్ఎస్ తీసుకొచ్చి ప్లాట్లు కొనుగోలు చేసిన వారి నుండి అప్లికేషన్స్ పేరుతో పైసలు వసూలు చేశారు కానీ వారికి రిజిస్ట్రేషన్స్ మాత్రం చేయలేదని ఇది ఎవరి పాపం అని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజలకు న్యాయం చేయాలని ప్లాట్లు కొనుగోలు చేసిన కొనుగోలుదారులకు కూడా న్యాయం చేయాలని కృత నిశ్చయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యాయం చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్ష నేతలు మిడిమిడి జ్ఞానంతో మాట్లాడడం సరైనది కాదని అన్నారు దీంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది ప్లాట్లు కొనుగోలు చేసిన కొనుగోలుదారులకు ఇల్లు కట్టుకోవడానికి ఇది సువర్ణ అవకాశం అని అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సందీప్ రెడ్డి

**వలిగొండ ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య):**
మండల పరిధిలోని ఏదుళ్ళగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కాటేపల్లి శాంత వెంకుల్ గౌడ్‌ల కుమారుడు సాయికిరణ్ గౌడ్ సరితల



వివాహం మండల కేంద్రంలోని దోనూరు ప్రతాపరెడ్డి గార్డెన్‌లో ఆదివారం జరగగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వలిగొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పైళ్ల రాజా వర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పలుసం రమేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, సంజీవరెడ్డి, కృష్ణ, మమతా తదితరులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రునికి భరోసానిచ్చిన స్నేహితులు

**మోత్కూరు, ఫిబ్రవరి 23 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇంద్ర నగర్ కాలనీ చెందిన జిట్ట రామచంద్రు దంపతులు ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ త్రీవంగా గాయపడి ఆర్థిక



ఇబ్బందులలో ఉన్నారు ఈ విషయాన్ని రామచంద్రు పదోతరగతి బాల్యమిత్రులు బాల్యమిత్రున్ని పరామర్శించి.. వారు ఎస్.ఎస్.సి బ్యాచ్ ధ్వారా సేకరించిన 32,116 ఆర్థిక సహాయం అందించారు.భవిష్యత్ ఏలాంటి సహాయం కావాలన్నా తమవంతు సహకారం అందిస్తామని బాల్య మిత్రునికి భరోషా కల్పించారు.ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు మెరుగు రాజశేఖర్, ఆరె శ్రీనివాస్, వాసం ప్రసాద్, పోచం శ్రీనివాస్, చందు తదితరులు పాల్గొన్నారు.

# ఆలియా బేగంపై దాడి చేసి చంపేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

## రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రజా సంఘాల నాయకులు పిలుపు



**నల్లగొండ జిల్లా బ్యూరో. ఫిబ్రవరి 23. (వార్త వేదిక సూర్య):** ఏఐఎంఐఎం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ రజుద్దీన్ అధ్యక్షతన ఆదివారం నల్గొండ పట్టణంలోని బహదూర్పురా గ్రౌండ్లో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ జరిగింది. అందులో వివిధ పార్టీలు మరియు ప్రజా సంఘాల తరపున అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నరు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఈనెల 11వ తేదీన అనంతారం గ్రామము సంగారెడ్డి జిల్లా లో ఒక 15 సంవత్సరాల మైనర్ బాలికపై ఇద్దరు వ్యక్తులు దాడి చేసి చంపడం వలన మరియు ఆ అమ్మాయి తండ్రి మహమ్మద్ ఇస్మాయిల్పై దాడి చేయడం ఆమానవి మైన చర్య అని దీనిని అందరం ముక్తకంఠంతో ఖండిస్తున్నామని ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ చిన్న చిటిక గొడవలను హిందూ ముస్లిం గా రంగు పెట్టి మతోన్మాద శక్తులు సమాజాన్ని కాలుష్య పరుస్తున్నాయని అన్నారు. ఇది భారతదేశాన్ని ఔన్నత్యాన్ని కె ప్రమాదమని ఈ దేశంలో ఏర్పాటు అయింది ఎప్పటికీ లౌకిక దేశంగానే ఉండాలని తెలిపారు. ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కట్టెల శివ మాట్లాడుతూ హత్య కు గురైన ఆలియా బేగం కుటుంబానికి పూర్తిగా న్యాయం దక్కేవరకు ఈ పోరాట ఆగదని ,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బాధిత కుటుంబానికి ఆదుకోవాలని ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ, సిపిఎం ,ఎంఐఎం మరియు ఎం ఎఫ్ టి యు ఆర్గనైజేషన్ ఆర్గనైజేషన్ జమ్మిఅతుల్హాస్ మరియు యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ మరియు ముస్లిం ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ముస్లిం ఇంటలిక్యుల్స్ అసోసియేషన్ లకు సంబంధించిన ముఖ్య నాయకులు హాజరై తమ సలహాలు సూచనలు మరియు భవిష్యత్ కార్యాచరణ గురించి మాట్లాడారు. ఇస్మాయిల్ పై దాడి చేయడం ఆమానవి మైన చర్య అని దీనిని అందరం ముక్తకంఠంతో ఖండిస్తున్నామని ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ చిన్న చిటిక గొడవలను హిందూ ముస్లిం గా రంగు పెట్టి మతోన్మాద శక్తులు సమాజాన్ని కాలుష్య పరుస్తున్నాయని అన్నారు. ఇది భారతదేశాన్ని ఔన్నత్యాన్ని కె ప్రమాదమని ఈ దేశంలో ఏర్పాటు అయింది ఎప్పటికీ లౌకిక దేశంగానే ఉండాలని తెలిపారు

ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కట్టెల శివ మాట్లాడుతూ హత్య కు గురైన ఆలియా బేగం కుటుంబానికి పూర్తిగా న్యాయం దక్కేవరకు ఈ పోరాట ఆగదని ,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బాధిత కుటుంబానికి ఆదుకోవాలని ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ, సిపిఎం ,ఎంఐఎం మరియు ఎం ఎఫ్ టి యు ఆర్గనైజేషన్ ఆర్గనైజేషన్ జమ్మిఅతుల్హాస్ మరియు యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ మరియు ముస్లిం ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ముస్లిం ఇంటలిక్యుల్స్ అసోసియేషన్ లకు సంబంధించిన ముఖ్య నాయకులు హాజరై తమ సలహాలు సూచనలు మరియు భవిష్యత్ కార్యాచరణ గురించి మాట్లాడారు.

# సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు అనూహ్య స్పందన

**నల్లగొండ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 23. (వార్త వేదిక సూర్య):** జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల సందర్భంగా శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల వేదికగా ఆదివారం రోజు, జనవిజ్ఞాన వేదిక (జే వి వి), సూర్యాపేట సైన్స్ ఫోరం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ ఎం ఎ) వారు సంయుక్తంగా నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్ కు అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు మాట్లాడుతూ.. జిల్లా నలుమూలల నుండి ప్రభుత్వ ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాలలలోని ఆరు నుండి పదవ తరగతులకు చెందిన 562 మంది విద్యార్థులు ఈ టెస్ట్ కు హాజరైనరని తెలిపారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ఇటువంటి టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయని, వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడానికి సహకరించిన



ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి హైదరాబాదు నుండి విచ్చేసిన ఎగ్జిబిషన్ సొసైటీ మెంబర్ తాటి చంద్రశేఖర్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా రమేష్ బాబు నిర్వహించిన సైన్స్ షో విద్యార్థులను విశేషంగా ఆకర్షించింది.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జీవ పరిణామ సిద్ధాంతం అవశ్యకతను జెవివి రాష్ట్ర బాధ్యులు పి.వి దుర్గాప్రసాద్ వివరించారు.

తరగతి వారీగా ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ఫిబ్రవరి 28వ తేదీ నిర్వహించే నేషనల్ సైన్స్ డే సెలబ్రేషన్స్ లో అందజేయున్నట్లు ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు షేక్ జాఫర్, సీనియర్ నాయకులు వల్లపట్ల దయానంద్, తల్లాడ రామచంద్రయ్య, మారం నారాయణరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దేవరశెట్టి నాగరాజు, సునీత, అంకెల మామయ్య చంద్రయ్య, సురేష్ కుమార్, కృష్ణయ్య, క్రాంతి కుమార్ మురళీకృష్ణ, మోడల్ స్కూల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు జనాభా తమాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలి

## వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23. (వార్త వేదిక సూర్య):** ఏఐసీసీ జాతీయ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా స్థానిక సంస్థల్లో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే ముందుకు రావాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

జాతీయ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించే విషయాన్ని పరిశీలించాలని తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను తమ వికలాంగుల సంఘాల పెద్దలు కోరితే ఈ విషయంపై ఇప్పటికే ముఖ్యమంత్రికి లేఖ రాశానని తెలిపిన పిసిసి అధ్యక్షుడు తను రాసిన లేఖను ఎందుకు బహిర్గతం చేయడం లేదో తెలపాలని డిమాండ్ చేశారు.

ఏఐసీసీ జాతీయ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా స్థానిక సంస్థల్లో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే ముందుకు రావాలని భారత వికలాంగుల



హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు డిమాండ్ చేశారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాంధీ కుటుంబం మాట ఇస్తే తప్పదు అని రాహుల్ గాంధీ ఆదేశాలను అమలు చేయడం తన బాధ్యత అంటూ చెబుతూ అదే రాహుల్ గాంధీ పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఏఐసీసీ ఎన్నికల మేనిఫెస్టోలో పేజీ నెంబర్ 9 లో ఎనిమిదో అంశంగా చేర్చిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామన్న హామీని నెరవేర్చేందుకు ఎందుకు వెనకడుగు వేస్తున్నారో వికలాంగుల సమాజానికి సమాధానం చెప్పాలని కోరారు.

రాహుల్ గాంధీ మాట పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గౌరవం ఉంటే రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించడంతోపాటు, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం వృద్ధుల వితంతువుల పెన్షన్ 4 వేలకు వికలాంగుల పెన్షన్ 6000 పెంచి ఆర్టీసీలో వికలాంగులకు 100% రాయితీతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని లేకుంటే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత నల్గొండ శ్రీనివాసులు తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు గుత్తికొండ కిరణ్ తెలంగాణ రాజ్యాధికార సాధన సమితి నాయకులు వంశీరాజ్ చంద్ర లు మాట్లాడారు.

సంఘం మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదన్మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు చల్లా బ్రహ్మం మైనార్టీ సెల్ నాయకులు షేక్ హుస్సేన్ సంఘం జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పోగొట్టుకున్న బంగారం తిరిగి అప్పగింత

**పోస్ట్ ఆఫీస్ వద్ద సౌకత్ అలీకి దొరికిన బంగారాన్ని పోలీసుల అప్పగింత.**

**పోగొట్టుకున్న బంగారాన్ని శ్రీకాంత్ కు అప్పగించిన సిఐ వీరరాఘవులు.**




**నల్లగొండ జిల్లా బ్యూరో. ఫిబ్రవరి 23. (వార్త వేదిక సూర్య)**

ధరావత్ శ్రీకాంత్ తండ్రి జోగ్య వస్రం తండ, నుండి సూర్యాపేటకు రాగ సూర్యాపేట పట్టణములో తన మెడలో ఉన్న 2.5 తులాల బంగారు చెను జారిపోయినది. అట్టి బంగారము పోస్ట్ ఆఫీస్ వద్ద సౌకత్ అలీ కి దొరకకగా అట్టి దొరికిన బంగారమును సూర్యాపేట టౌన్ పోలీస్ స్టేషన్ కీ వచ్చి సీఐ వీర రాఘవులుకి అప్పగించిగా, సీఐ అట్టి బంగారంమును, పోగొట్టుకున్నా శ్రీకాంత్ కు అప్పగించి, దొరికిన బంగారంమును పోలీస్ వారికి అప్పగించిన సౌకత్ అలీ ని సీఐ వీర రాఘవులు అభినందించారు.

# పలు వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న నాంపల్లి మాజీ జడ్పిటిసి ఏవి రెడ్డి

**నాంపల్లి ఫిబ్రవరి 23 న్యూస్:(వార్త వేదిక సూర్యా):** నాంపల్లి మండలం పసునూరు గ్రామం లో పలు వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నాంపల్లి మాజీ జడ్పిటిసి ఏవి రెడ్డి గారు ఈ కార్యక్రమంలో వారి వెంట మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే అబ్బాస్ , మాజీ సర్పంచ్ S.రాములు ,సీనియర్ నాయకులు సాలయ్య, సైదిరెడ్డి, వీరమల్ల ఎస్కె జానీ వీరమల్ల శేఖర్,వెంకన్న ,రామస్వామి,శివ, మెండి నరసింహ, దండిగా రమేష్, దండిగా నగేష్, వల్లపు గిరి, టైలర్ వెంకటయ్య, కాశీమల్ల గోపయ్య, బాలమ్మ, తదితరులు ఉన్నారు






# టిడిపి ఆధ్వర్యంలో కెసిఆర్, జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మల దహనం

**నల్లగొండ జిల్లా బ్యూరో. ఫిబ్రవరి 23. (వార్తా వేదిక సూర్య):** నకిరేకల్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నకిరేకల్ మేయిన్ సెంటర్ యందు చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ గూర్చి మాట్లాడిన దానికి నిరసనగా కెసిఆర్,జగదీష్ రెడ్డి ల దిష్టిబొమ్మ లను దహనం చేసారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ మాజీ ఇన్చార్జి యాతాకుల అంజయ్య మాట్లాడుతు, కెసిఆర్, చంద్రబాబు నాయుడు, ఎన్ డి ఏ రూపంలో తెలంగాణాలో ప్రవేసించబోతున్నాడు జాగ్రత్త అని, చంద్రబాబు నాయుడు తెలంగాణ వెతిరేకని , జగదీష్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని పదేండ్ల క్రిందనే తన్నితరిమేసినామని, మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు.

అసలు తెలుగుదేశం పార్టీ పుట్టిందే తెలంగాణలోనేనని నీకు తెలియదా కెసిఆర్, నీవు చంద్రబాబు అపాయింట్మెంట్ కావాలంటే పడీగాపులుకాసేది తెలియదా, చంద్రబాబు నాయుడుకు గూర్చి నీ



యిష్టం వచ్చినట్టు బూతులు మాట్లాడటం సిగ్గుచేటని,అసలు అభివృద్ధి అంటేనే చంద్రబాబు నాయుడని అందరికి తెలిసిందే అన్నారు.

తెలంగాణ ప్రజలు నిన్ను చీదరించుకొని తగిన బుద్ధి చెప్పినారు మర్చి పోయినావా కెసిఆర్, నీవుఇలాపిచ్చిమాటలు మాట్లాడితే సహించేది లేదు తెలుగుదేశంకు చంద్రబాబు నాయుడు కిఆడ్డువస్తే తొక్కుకుంటూ పోతాం తెలంగాణలో అని వారన్నారు. ఈకార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి నూకల శ్రీధర్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు కమిటీ అధికార ప్రతినిధి నక్కారాంభనేష్ ముదిరాజ్ , భువనగిరి పార్లమెంటు కమిటీ కార్యదర్శి లింగాల యాదయ్య , నకిరేకల్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు అంతటి రాములు గౌడ్, కేతెపల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు దోనాల వెంకట్ రెడ్డి , నార్కట్ పల్లి మండల పార్టీ మాజి అధ్యక్షులు బందారపు శివరాం ప్రసాద్ , నార్కట్పల్లి మండల మాజి ప్రధాన కార్యదర్శి చింతా రాజుగారు, భువనగిరి పార్లమెంటు కమిటీ యస్సీ సేల్ మాజి ఉపాధ్యక్షులు చింతా లక్ష్మన్ , కట్టంగూరు మండల మాజి ప్రధాన కార్యదర్శి శ్రీ పాద నంద కుమార్ ,అన్నారం మాజి విద్య కమిటీ చైర్మన్ గాజుల బిక్షమయ్య, మండల నాయకులు నిమ్మల సైదులు , అంతటి సైదులు తదితరులు పాల్గొన్నారు.




# ఘోర రోడ్డు ప్రమాదం..

**నల్లగొండ జిల్లా బ్యూరో. ఫిబ్రవరి 23. (వార్తా వేదిక న్యూస్):** నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఘోర ప్రమాదం సంభవించింది. ఆదివారం ఉదయం అద్దంకి నార్కట్ పల్లి బైపాస్ పై చింతపల్లి ఎక్స్ రోడ్డు వద్ద ఈ సంఘటన చోటుచేసుకుంది. హైదరాబాదు నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న పెళ్లి బస్సు ట్రాక్టర్ ను వెనుక నుంచి ఢీకొన్నది. ట్రాక్టర్‌పై ఉన్న మహిళ అక్కడికక్కడే మృతి చెందగా బస్సులో ప్రయాణిస్తున్న 12 మందికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వారిని మిర్యాలగూడలోని వర్షిత హాస్పిటల్‌కు తరలించారు. ప్రమాదం జరిగిన సందర్భంలో బస్సులో 36 మంది ఉన్నారు. ప్రమాదానికి అధిక వేగమే కారణమని తెలుస్తుంది. సంఘటన స్థలాన్ని పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కరాటే ఆత్మ రక్షణకు, ఆరోగ్యానికి ఎంతో ఉపయోగం

## విద్యార్థులు క్రీడా స్ఫూర్తి పెంపొందిస్తుంది : డివైఎస్ఓ కుంభం నర్సిరెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య):** జపాన్ కరాటే అసోసియేషన్ ఎస్ఎస్ కరాటే జిమ్నాస్టిక్ అకాడమీ ఆధ్వర్యంలో షోటోకన్ తెలంగాణ స్టేట్ వారియర్ కప్ ఛాంపియన్షిప్%ఇ% ఫిబ్రవరి 23 ఉదయం 9 గంటలకు ప్రారంభించడం జరిగింది ముఖ్య అతిథిగా డివైస్ ఓ నర్సిరెడ్డి విద్యార్థుల ఉద్దేశించి కరాటే ఆత్మ రక్షణకు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగంగా



ఉంటుందని విద్యార్థుల్లో క్రీడ స్ఫూర్తిని పెంపొందిస్తుందని అన్నారు. ఏపీ తెలంగాణ చిఫ్ రాపోలు సుదర్శన్ మాస్టర్ నర్సిరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది ఎస్-ఎస్ కరాటే జిమ్నాస్టిక్ కరాటే విద్యార్థుల ప్రదర్శను ముఖ్య అతిథులు ప్రశంసించడం జరిగింది. కటాస్ మరియు కుమిమితే పోటీలను పోటీలను ముఖ్య అతిథులు ప్రారంభించారు. రాష్ట్రం నుండి వివిధ జిల్లాల నుండి 1000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆర్గనైజర్ యూ శ్రీధర్ సాగర్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల మాస్టర్లు కొల్లూరి నాగేష్, నాగార్జున ,సోములు, వంశీ ,నిఖిల్, పవన్ ,అఖిల్ ,ఆకాష్ , లోకేష్ ,విశ్వనాథం, వెంకటేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి నూతన దేవాలయ ప్రారంభోత్సవం

## కార్యక్రమంలో పాల్గొన్న బి.ఆర్.ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్ నాయక్


**దేవరకొండ ఫిబ్రవరి 23(వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం పడమటి పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో లో కొలువైన శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర




స్వామి నూతన దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు పల్ల ప్రవీణ్ రెడ్డి. నేరడగొమ్మ మండల అధ్యక్షులు లోకసాని తిరుపతయ్య డిండి మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు రాఘవ చారి ధర్మ నాయక్ యువజన విభాగం నాయకులకు పల్లె అనీల్ తదితరులకు కార్యక్రమంలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘం అధ్యక్షురాలుగా సంఘం కంభంపాటి వెంకటమ్మ ఎన్నిక

**దేవరకొండ ఫిబ్రవరి 23(వార్తా వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామం నీకి చెందిన కంభంపాటి వెంకటమ్మను మరొకసారి కొండమల్లేపల్లి మండలానికి మరోసారి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమిస్తూ అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు అలకలంబ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మొగిలి సునీతరావు నియమిస్తూ నియామక పత్రాలు హైదరాబాద్ గాంధీ భవన్ లో



అందజేశారు. కంభంపాటి వెంకటమ్మ తెలంగాణలో జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గడప గడప ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగ పనిచేసారు. ఈ ఎన్నికకు కృషి చేసిన గోపగాని మాధవి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








# చౌటుప్పల్ ఉచిత చికెన్ మేళ

**భారీగా హాజరై తిన్న ప్రజలు**

**చౌటుప్పల్, ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణ కేంద్రం వలిగొండ రోడ్డు వద్ద చికెన్, ఎగ్ మేళ నిర్వహించారు. వెంకాబ్, స్థానిక పౌల్ట్రీ ట్రేడర్స్ ఆధ్వర్యంలో చికెన్ మేళ నిర్వహించగా భారీగా ప్రజలు హాజరయ్యారు దాదాపు 500 కిలోల ఉడికించిన చికెను ఉడకబెట్టిన 3000 గుడ్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాడుప్లు కేవలం పక్షులకు మాత్రమే వస్తుందని మనుషులకు రాదని తెలిపారు. 70 డిగ్రీల సెంటిగ్రేట్ దాటిన చికెన్ తింటే ఎలాంటి వ్యాధులు సోకవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకాబ్ సంస్థ తెలంగాణ ఇన్చార్జి సెంథిల్ కుమార్, స్థానిక పౌల్ట్రీ ట్రేడర్స్ యజమానులు గంగిడి ఆనంద్ రెడ్డి, ముత్యాల పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బీ ఆర్ కే కన్వెన్షన్ హాల్ ప్రారంభం

**- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**చౌటుప్పల్, ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం నూతన హంగులతో ఏర్పాటు చేసిన బీ ఆర్ కే కన్వెన్షన్ హాల్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. బి.ఆర్.కె కన్వెన్షన్ హాల్ యజమానులు భాను ప్రకాష్, ఖలీల్, రవిలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పుష్పగుచ్ఛంను అందజేసి, సన్నాయి స్వరాల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా కన్వెన్షన్ హాల్ ఏర్పాటు చేసిన యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కన్వెన్షన్ యజమానులు



భాను ప్రకాష్, ఖలీల్, రవిలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ్మా గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం తగదు



**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** మోటకొండూరు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం ఎంతో కృషి చేశానని ఎలాంటి కారణం చూపకుండా తనను పార్టీ నుండి సస్పెండ్ చేయడం తగదని పార్టీ పెద్దలు పునరాలోచించి తనపై సస్పెన్షన్ ఎత్తివేయాలని మోటకొండూరు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి ఒక ప్రకటన లో అభ్యర్థించారు.నేను ఏలాంటి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడలేదని, పార్టీ ఆదేశాలను గౌరవిస్తూ గత 40 సంవత్సరాలుగా మా తండ్రి అనంతుల ఎల్లారెడ్డి కాలం నుండి ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ కోరకు పనిచేశామని,కాంగ్రేసు పార్టీ కోసమే పని చేస్తామని తెలిపారు.ఇటీవల ఇతర పార్టీల నుండీ కాంగ్రేస్ పార్టీ లోకి వచ్చినవారికి పెద్ద పీట వేయడం జీర్ణించుకోలేక అధిష్టానానికి పిర్యాదు చేసినట్లు తెలిపారు.

# దాతృత్వం చాటుకున్న పూర్వ విద్యార్థులు

**చౌటుప్పల్, ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ దేశగోని వెంకటేష్ గౌడ్ గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో తన కాలును కోల్పోవడంతో విషయం తెలుసుకున్న తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 2003-2004 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులందరు కలిసి ఆదివారం రూ. 55 వేలు వెంకటేష్ కు అందజేసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ దేశగోని వెంకటేష్ మాతో పాటు చదువుకున్న రోజుల్లో చాలా హుషారుగా చలాకిగా అందరితోటి ఉత్సాహంగా ఉండేవాడని, రోడ్డు ప్రమాదంలో తన కాలును కోల్పోవడం బాధాకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆలె చిరంజీవి, లింగస్వామి, రవి, మహేందర్ రెడ్డి, సుధాకర్, రవి, నరేష్, రాజశేఖర్, శ్రీశైలం, నరేందర్ రెడ్డి, ఊదరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.









# ఘనంగా చౌటుప్పల్ శ్రీ చైతన్య పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

- **ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు.**
- **లక్ష్యాలను ఛేదించడానికి స్ఫూర్తిదాయకం శ్రీ చైతన్య విద్యాసంస్థలు.**
- **శ్రీ చైతన్య చౌటుప్పల్ వార్షికోత్సవ సంబరాలలో వక్తలు.**

**చౌటుప్పల్, ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య):** శ్రీ చైతన్య పాఠశాల చౌటుప్పల్ వారి ఒకటవ వార్షికోత్సవ సంబరాలు శనివారం శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ మండలం ఎంఈఓ శ్రీ ఈ గురువారావు , శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం టి. సతీష్ గారు, రీజనల్ ఇంచార్జ్ ఎం.వెంకట్ రెడ్డి గారు రీజినల్ ఇంచార్జ్ ఎన్. రవీందర్ రెడ్డి ,దిల్సుక్నగర్ జోన్ హై స్కూల్ జోనల్ కోఆర్డినేటర్ ఏ.రఘువంశీ , దిల్సుక్నగర్ జోన్ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ శ్రీమతి పి .కామేశ్వరి పాల్గొన్నారు.

వేడుకలను పురస్కరించుకొని ఎంఈఓ ఈ గురువారావు మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థలు నూతన విద్యా విధానాలను అనుసరిస్తూ విద్యార్థులు మంచి విద్యను నేర్చుకోవడానికి భవిష్యత్తులో వారి లక్ష్యాలను నెరవేర్చుకోవడానికి తగిన విధమైన ప్రణాళికలను రూపొందిస్తూ ఎప్పటికప్పుడు ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దే దిశలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు పనిచేస్తున్నట్లు తెలిపారు. ఏటీఎం టి సతీష్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థలు భావితరాల సైంటిస్టులకు ఇంజనీర్లకు డాక్టర్లకు మేధావులకు బాటలు వేసిన విద్యాసంస్థ అంటూ కొనియాడారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు 100% హాజరైన విద్యార్థులకు బహుమతులను బహుకరించారు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి అంగరంగ వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.

కార్యక్రమం నిర్వహించిన చౌటుప్పల్ శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి శ్వేత బాన్స్ , డీన్ దుర్గాప్రసాద్ , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గోపీచంద్ , ప్రైమరీ ఇంచార్జ్ పరమేశ్వరి ,మరియు అధ్యాపక బృందం పాల్గొని దిగ్విజయంగా మొదటి వార్షికోత్సవాన్ని నిర్వహించారు.

# సిపిఎం జిల్లా క్లాసుల సందర్భంగా 1వ తేదీన పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయండి

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు**







**యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య):** మార్చి 1, 2 తేదీల్లో భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా క్లాసుల సందర్భంగా 1వ తేదీన సాయంత్రం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు నిచ్చినారు. ఆదివారం సిపిఎం జిల్లా క్లాసులను, బహిరంగ సభను జయప్రదం చేయాలని పిల్లాయిపల్లి గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ నాటి నుండి నేటి వరకు రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక, సమస్త వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరము ఉద్యమాలు నిర్వహిస్తు ప్రజల పక్షాన నికరంగా పోరాడుతుందని అన్నారు. పిలాయిపల్లి గ్రామంలో ఆనాడు భూస్వామ్య, ప్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా, రజాకార్లకు వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి కావాలని, గీసేవారికి చెట్టు కావాలని, వెట్టిచాకిరి పోవాలని బక్క చిక్కిన పేదలతో బంధుకూలు పట్టించి పోరాడింది ఎర్రజెండేనని అన్నారు. నేడు పాలకుల అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కూడా సిపిఎం అనేక సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలియజేశారు. సిపిఎం పార్టీ జిల్లా స్థాయి క్యాడర్ క్లాసులు పిల్లాయిపల్లిలో నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అనేక సమస్యలపై చర్చించి ప్రజా పోరాటాలను రూపొందించబోతున్నామని, ప్రధానంగా విద్య, వైద్యం, ఉపాధితోపాటు మూసీ ప్రక్షాళన కోసం, గోదావరి జలాల సాధన కోసం, ప్రాజెక్టుల పూర్తి కోసం కూడా ఈ క్లాసులలో చర్చించి పోరాటాలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ క్లాసుల సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొంటున్నారని ఈ సభలో గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, గ్రామ నాయకులు అందెల యాదగిరి, పగిళ్ల మల్లారెడ్డి పాల్గొన్నారు.

# వి.యస్.ఆర్ పంక్షన్ హాల్ ప్రారంభోత్సంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి



**దేవరకొండ ఫిబ్రవరి 23(వార్తా వేదిక సూర్య):** చింతపల్లి మండలం పోలేపల్లి రాం నగర్ లోని మైసమ్మ దేవాలయంలో వద్ద వంకేశ్వరం గోవర్ధన్ రెడ్డి నూతనంగా నిర్మించిన వి.యస్.ఆర్ పంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముద్దం జోగయ్య,ముద్దం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# అరవింద్ షో రూమ్ ఏర్పాటు అభినందనీయం

**- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



**నల్లగొండ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 23. (వార్త వేదిక సూర్య):** నల్గొండ పట్టణంలో అర్వింద్ షో రూమ్ ఏర్పాటు చేయడం అభినందీయమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండ పట్టణం లో నూతనంగా ప్రారంభించిన "ది అరవింద్ "షోరూమ్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్ర్యమంలో నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , మాజీ జడ్పి ఫ్లోర్ లీడర్ పాశం రాం రెడ్డి , మాజీ వైస్ చైర్మన్ అబ్బ గోనీ రమేష్ గౌడ్ , సంపత్ రెడ్డి, , ఖయ్యాం బేగ్ తదితరులు పాల్గొన్నారు .



# తపస్ బలపరిచిన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి**

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23. (వార్త వేదిక సూర్య)** తపసు బలపరిచిన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి రెడ్డి గెలుపు కోసం భాజపా నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, గుర్రం చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎన్జీ కళాశాల మైదానంలో ఓటర్లతో సమావేశమయ్యి పులి సర్వోత్తమ్ రెడ్డి అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాల్సిందిగా అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అలుగుపల్లి పాపిరెడ్డి , జిల్లా అధ్యక్షులు ఇరుగు శ్రీరాములు ,ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్ గౌడ్ ,ప్రచార కార్యదర్శి కంచనపల్లి విజయ్ కుమార్ ,డివిజన్ ఇంచార్జి చనగాని యాదయ్య గౌడ్ ,జిల్లా కోశాధికారి నర్సిరెడ్డి ,వివిధ మండల శాఖల అధ్యక్ష ప్రధాన,కార్యదర్శులు రాష్ట్ర జిల్లా మరియు మండల కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**కొండమల్లేపల్లి మాజీ ఎంపీటీసీ పాండు నాయక్ నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్త్య రమేష్ నాయక్**

**- దేవరకొండ ఫిబ్రవరి 23 (వార్త వేదిక సూర్య)**

# ఎస్ వి ఆర్ ఫంక్షన్ హాల్ను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్



**దేవరకొండ ఫిబ్రవరి 23 (వార్త వేదిక సూర్య):** చింతపల్లి మండలం లోనీ పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన గోవర్ధన్ రెడ్డి గారి ఎస్ వి ఆర్ పంక్షన్ హాల్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ ఈ కార్యక్రమంలో మొగుతాల దుర్గయ్య, పడకంటి కృష్ణ, జైపాల్ నాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# ఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంభోత్సవం

**పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్**

**దేవరకొండ ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య):** పెద్ద అడిశర్ల పల్లి మండలంలోని ఎల్లాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంభోత్సవ



కార్యక్రమం లో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్.. గారికి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయంలో వేదపండితుల ఆశిర్వవచనం చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం ఆలయకమిటీ బిల్యానాయక్ ను సత్కరించినారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల పార్టీ అధ్యక్షులు వల్లపు రెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి నర్సింహా, మాజీ సర్పంచ్ దేవపావత్ నరేందర్, సుధాకర్, మహేందర్, ఎర్ర గరి, రాంబాబు, కలకొండ కొండల్, ఆంజనేయులు, విజేందర్, వెంకటయ్య, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# మోండే శ్రీను మృతి చాలా బాధాకరం

**టిపిసిసి సభ్యులు సభ్యులు కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి**

**దేవరకొండ ఫిబ్రవరి 23 (వార్తా వేదిక సూర్య):** కొండమల్లెపల్లి మండల పరిధిలో పెండ్లిపకాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోండే శ్రీను భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించినా కాంగ్రెస్ నాయకులు టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చెర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి గారి తో మాజీ ఎంపీపీ మేకల శ్రీను, బోయేని శేఖర్,పాక అనిల్ మాజీ ఉపసర్పంచ్ వెంకట నర్సింహా మేకల గున్మాల్లి పాక లక్ష్మయ్య, బావ్లా తండా నగేష్ , మేకల నర్సింహా, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

